శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు



**కోవూరు, జూన్ 9 ప్రభాతవార్త :** జిల్లాలోని తొలి విడతలో ఎంపిక చేసిన సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలను రిజిస్ట్రేషన్ దారులకు అందించనున్నట్లు రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ డీఐజీ కిరణ్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం పడుగుపాడులోని గ్రామ సచివాలయం-3 ను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్లకు రిజిస్ట్రేషన్లపై శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. కోవూరు మండలంలో పడుగుపాడు, ఇనమడుగు, చెర్లోపాలెం, లేగుంటపాడు గ్రామాల్లోని సచివాలయాల్లో ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు సబ్ రిజిస్ట్రార్ పి. శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

## డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు

**నెల్లూరు జూన్ 9, ప్రభాతవార్త-వైద్యం** జిల్లా వైద్య ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ వెంకటప్రసాద్ శుక్రవారం నగరంలోని జేవీఆర్ కాలనీలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఫార్మసీలో ఉన్న మందులను పరిశీలించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సైతం రోగులకు న్యాయమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సమయపాలన పాటించాలన్నారు. నూరుశాతం ముఖ హాజురు నమోదు చేయాలని పేర్కొన్నారు. తేడా వస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

## డాక్టరేట్ అందుకున్న మంత్రి కాకాణి



**వెంకటాచలం జూన్ 9 ప్రభాతవార్త** శాసన సభలో తమ వాగ్దాటిని వినిపించడంలో ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడంలో ఎప్పుడు తనకు ఎవ్వరు సాటిరావు, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటి చెర్మన్‌గా మంత్రిగా, శాసన సభ్యుడుగా జిల్లా పరిషత్ చెర్మన్‌గా జిల్లా పార్టీ అధ్యక్షుడుగా పనిచేసి ప్రజలు మనస్సులో ప్రథమ స్దానంలో నిలిచారు. రాజకీయాలోనేగాక విద్యలో కూడ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మొదటి స్దానంలో నిలిచి కాకాణిటు డాక్టర్ కాకాణి నిలిచారు.. తమ తల్లి దండ్రులు స్వర్గీయ, కాకాణి రమణారెడ్డి, లక్ష్మికాంతమ్మ, సమిత అధ్యక్షులుగా సర్పంచ్‌గా దశాబ్దాల కాలం నుండి పంచాయతీరాజ్ వ్యవస్దతో అనుబంధం ఉంది. దీంతో డాక్టర్ గణేష్ సూచనలతో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పిహెచ్, డి చేయాలని నిర్ణయించుకున్నారు. మూడు సంవత్సరాలు క్రితం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలోపిహెచ్, డికి దరాఖస్తు చేసుకున్నారు. మండల పరిదిలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో పిహెచ్, డి రిసెర్చ్‌లో భాగంగా పంచామతీరాజ్ వ్యవస్దలో మార్పులు, చోటు చేసుకున్న పరిణామాలపై అద్యయనం తుదిమెట్టుకు చేరింది. దీంతో శుక్రవారం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో పిహెచ్డీ నివేదిక (వైవా)ను యూనివర్శిటి అద్యాపకులు కమిటి సభ్యులు సమక్షంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రజేంటేషన్ ద్వారా సమర్పించారు. ఇప్పటికే రిటన్ టెస్ట్ ధీసిస్ మూడు రాష్ట్రాల ప్రొఫెసర్లకు పంపగా ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదు. విజయవంతంగా పంచాయతీరాజ్ వ్యవస్దలో వచ్చిన మార్పులను చోటుచేసుకున్న పరిణామాలపై క్షుణ్ణంగా అద్యయనం చేసి నివేదికను విఎస్‌యూ అదికారులకు అందజయడంతో కమిటి సభ్యులు డాక్టరేట్‌కు సిపార్సు చేశారు, దీంతో యూనివర్శిటి ఉపకులపతి ఆచార్య సుందరవల్లి, వైవా కమిటి చెర్మన్ నాగేశ్వరరావు సమక్షంలో డాక్టరేట్‌ను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి అందజేశారు. పిహెచ్, డి అందజేశారు. పిహెచ్, డి కోర్సు పూర్తి చేసినందుకు తనుకు సహకరించి అందరికి యూనివర్శిటి అథ్యాపకులు శిబ్బందికి గైడ్‌గా వ్యవహరించి, సుజానాయర్, మదుమతి, చెంచురెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హృదయపూర్వక దన్యవాదాలు తెలిపారు.

**మంత్రి కాకాణికి కలెక్టర్ అభినందనలు**

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పిహెచ్, డి పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ అందుకోవడంతో జిల్లా కలెక్టర్ హరినారయణన్ విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో మంత్రి కాకాణికి పుష్పగుంచ్చాం అందజేసి అబినందనలు తెలిపారు.

## ఏకాంతసేవలో ఆత్మారామస్వామి



**సంగం జూన్ 9ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని ఆత్మారామస్వామి వారి బ్రహ్మోత్స వాలలో భాగంగా స్వామి వారు ఏకాంతసేవలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామోత్స వంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించారు. ఈకార్యక్రమంలో బ్రహ్మోత్స వాలు ముగిశాయి. బ్రహ్మోత్స వాల ఉభయకర్తలుగా పచ్చిపాల రమణారెడ్డి సన్స్ వ్యవహారించారు.

## అమ్మవారి నామస్మరణతో మార్మోగిన కలువాయి పురవీధులు



**కలువాయి జూన్ 9 ప్రభాతవార్త** చల్లని మాతల్లి అమ్మోరు ....... ఆతల్లి చలవేనమ్మ మా వూరు....... అంటు భక్తి పారశవ్యంతో భక్తులు కలువాయమ్మ తల్లి నామసర్మణ చేస్తు కలశాలతో ఆలయానికి చేరుకున్నారు. గ్రామ శక్తి స్వరూఫిణి శ్రీకలువాయమ్మ అమ్మవారికి 108 కలశాలతో శుక్రవారం జలాభిషేకం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉభయకర్తలుగా తోకా సుబ్రమణ్యం చంద్రావతి కుటుంబసభ్యులు ఆద్వర్యంలో వారి ఇంటి వద్ద నుండి ఈ వేడుకను నిర్వహించగా గ్రామంలో మహిళలు పెద్దఎత్తున పాల్గోని కలిశాలు నెత్తిన పెట్టుకొని అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పంచామృతాబిషేకం, అష్టోత్తర సహస్రనామ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అదే విధంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఉండే గంగమ్మ తల్లి అమ్మవారికి జలాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ పూజారులు, నిర్వాహకులు తెలిపారు.

## దోమల నివారణకు కృషి చేయాలి

**నెల్లూరు జూన్ 9, ప్రభాతవార్త-వైద్యం** ఇంటిలో, ఇంటి పరిసరాల్లో దోమల నివారణకు కృషి చేయాలని ఇన్‌చార్జ్ డీఎంహెచ్ఓ జి.వెంకటప్రసాద్ సూచించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది చేపట్టిన కార్యక్రమాలను శుక్రవారం ఆయన స్ధానిక కపాడిపాళెం, సంతపేట ప్రాంతాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వల్లే పైలేరియా, మలేరియా, డెంగీ, చికున్‌గున్యా లాంటి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. ఈ జబ్బులు ఒక్కో దఫా ప్రాణాంతకంగా మారుతున్నాయన్నారు. అందువల్ల ప్రజలు దోమలు పుట్టకుండా, కుట్టకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి ఆవరణలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలన్నారు. టెంకాయచిప్పలు, ఖాళీ సీసాలు, టైర్లు తదితర వాటిల్లో నిల్వ ఉన్న నీటిలో సైతం దోమలు ఉత్పత్తి చెందుతాయన్నారు.

## వెంకయ్యస్వామి ఆశ్రమాన్ని సందర్శించిన కలెక్టర్





**వెంకటాచలం జూన్ 9, ప్రభాతవార్త** గొలగమూడిలో ఉన్న భగవాన్ వెంకయ్య స్వామి ఆశ్రమాన్ని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ శుక్రవారం సందర్శించారు. గోలగమూడి ఆశ్రమంలో జరుగుతున్న కార్యక్రములు గురించి కలెక్టర్‌కు ఈవో బాలసుబ్రహ్మణ్యం వివరించారు. విద్యాలయం ఆశ్రమ వైద్యశాల ఆర్టిఫీషియల్ లింబ్ సెంటర్, కళ్యాణ మండపము, యాత్రికులు వసతి సముదాయాన్ని నిత్యాన్నదానశాలను భక్తులు సౌకర్యాలకు ఏర్పాటు డార్మిటరీ మండపలాను కలెక్టర్ సందర్శంచారు. వెంకయ్య స్వామి ఆశ్రమంలో కలెక్టర్ పూజలు నిర్వహించి తీర్ద ప్రసాదాలు అందజేశారు.

**టూరిజం కళాశాలను సందర్శంచిన కలెక్టర్**

వెంకటాచలంలోని కంటేపల్లి వద్ద ఉన్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనెజ్మంట్ కళాశాలను కలెక్టర్ హరి నారయణన్ సందర్శంచారు. జిల్లా గ్రామీణాబివృద్దిశాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్యం కోర్సు లను పరిశీలించారు. ఇక్కడ జరుగుతున్న కోర్సు వివరాలను కలెక్టర్‌క ప్రిన్సిపాల్ శరవణన్ వివరించారు ఆయన వెంట స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయకుమార్ పాల్గోన్నారు. మండల పరిదిలోని సరస్వతినగర్‌లో ఉన్న దివ్యాంగుల కేంద్రాన్నిచకలెక్టర్ హరినాకయణన్ సందర్శంచారు. దివ్యాంగులకు అందిస్తున్న పలు రకాలు కార్యక్రములు గురించి కలెక్టర్‌కు దివ్యాంగుల కేద్రము అదికారులు వివరించారు.

## ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించిన ఆర్టీసీచైర్మన్ మల్లికార్జునరెడ్డి

### -నెల్లూరు-తిరుపతి మధ్య ప్రారంభమైన ఏసీ బస్సులు



**నెల్లూరు, జూన్9 ప్రభాతవార్త-విద్య** శుక్రవారం నగరంలోని స్ధానిక నెల్లూరు 2డిపో గ్యారేజ్‌లో ఏసీ ఎలక్ట్రికల్ బస్సుల ప్రారంబోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు రవాణా సంస్ధ చైర్మన్ మల్లికార్జునరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని బస్సులను జెండా ఊపి లాంచనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పర్యావరణ హితమేలక్ష్యంగా తమ సంస్ధలో ఏసీఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తాను చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొట్టమెదటి సారిగా నెల్లూరు నగరానికి రావటం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిభందల ప్రకారం రానున్న రోజుల్లో డీజిల్ వాహనాల స్ధానంలో ఎలక్ట్రికల్ వాహనాలు రానున్నాయన్నారు. ఇప్పుడిప్పుడే ఈ వాహనాలను ప్రయాణీకులు అర్ధం చేసుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఒలెక్ట్రా సంస్ధనుండి ఈ బస్సులను కొనుగోలు చేయటం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటికే 100బస్సులు దిగుమతి చేసుకోవటం జరిగిందని, ప్రయోగాత్మకంగా వీటిలో 50బస్సులను తిరుపతి-తిరుమల రూట్‌లలో తిప్పుతున్నామన్నారు. తిరుపతి-కడప మద్య మరో 12 బస్సులను నడుపటం జరిగిందని వీటిని ప్రయాణీకుల నుండి మంచి ఆరదణ లబించిందన్నారు. వీటి స్పూర్తితో నేడు నెల్లూరు నగరం నుండి తిరుపతికి 12 నూతన ఏసీ ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెట్టం జరిగిందన్నారు. కాలుష్యరహితంగా, కుదుపులేని సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ఈ బస్సుల్లో పొందవచ్చన్నారు. సంస్ధ రీజనల్ మేనేజర్ పివి.శేషయ్య మాట్లాడుతు తమ రీజియన్ పరిధిలో ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేవ పెట్టటం సంతోషంగా ఉందన్నారు. నెల్లూరు నుండి తిరుపతికి ప్రతి రోజు 20 ట్రిపులను ఈ బస్సులతో తిప్పనున్నామన్నారు. ఉదయం 5 గంటలనుండి రాత్రి 8గంటల వరకు నెల్లూరు ప్రధాన బస్టాండులో ఈ బస్సులు ప్రయాణీకుల కోసం అందుబాటులో ఉంటాయన్నారు. నెల్లూరునుండి తిరుపతికి ఆరు బస్సులు బయలుదేరుతాయని, అదే సమయంలో తిరుపతినుండి నెల్లూరుకు మరో ఆరుబసు ్సలు వస్తాయన్నారు. రోడ్డు, వాతావరణ ప్రభావాలను బట్టి ఈ బస్సులు ఒక్కసారి చార్జ్‌చేస్తే సుమారు 200 కుపైగా కిలోమీటర్లు ప్రయాణిస్తాయన్నారు. రానున్న రోజుల్లో నగరం నుండి మరిన్ని పట్టణాలకు ఈ బస్సులను ఏర్పాటుచేయనునా ్నమన్నారు. డ్రైవరుతో కలిపి 35 మంది ప్రయాణిచేందుకు వీలు కలిగిన ఈ బస్సులను అందరూ ఆదరించాలని ఆయన కోరారు. అనంతరం నూతనంగా ప్రారంబించిన ఈ బస్సులతో సంస్ధ అధికారులు నగరంలో ప్రచార ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ బత్తుల సుప్రజరెడ్డి, జోనల్‌ఈడి ఆదామ్ సాహెబ్, 1డిపో డిఎం మురళీకృష్ణ, సిఐ సుధాకర్‌తదితరులు పాల్గొన్నారు.

## కనుపూరు చెరువులో మట్టి మాఫియాను అరికట్టాలి



**వెంకటాచలం జూన్ 9 ప్రభాతవార్త** మండల పరిదిలో మట్టి మాపియా చెరగెరిపోతున్న అదికారులకు కనీసం పట్టించుకోకపోవడన దారుణమని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. మండలంలో శుక్రవారం కనుపూరు చెరువులో మట్టి మాపీయాను సోమిరెడ్డి చంద్రమోహన్ పరిశీలించారు. అనంతరం సోమిరెడ్డి మాట్లడుతూ రైతులు భూమి మెరకు పేరుతో అనుమతులు తెచ్చుకోని ఎంతో విలువైన మట్టిని ప్రవేట్ ప్రవేట్ లేఅవుట్‌కుతరలించిసోమ్ముచేసుకుంటారన్నారు. బారీ స్ధాయిలో మట్టిని తరలిస్తుంటే అదికారులకు కనబడదని ప్రశ్నంచారు.

బారీ స్ధాయిలో నెల రోజులు నుండి మట్టిని తరలించి లక్షలు ప్రభుత్వ దనాన్నా స్వాహం చేశారన్నారు. దీని సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ వద్ద టిడిపి అద్వర్యంలో అందోళన దర్న చేస్తామన్నారు ఇప్పటి చెరువులో గుంతలు పడటం వలన అనేక మంది మృత్యవాత పడుతున్న పశువులు మృతి చెందుతున్నారు. ఈకార్యక్రములో బోమ్మి సురేంద్ర గుమ్మడి రాజా యాదవ్ రాదా కృష్ణనాయదు మావిళ్లపల్లి శ్రీనివాసులునాయడు తదితరులు పాల్గోన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, జూన్9, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్ధ పరిధిలో స్ధానిక 44/1 లీలామహల్‌రోడ్డు, 44/2 చాకలి వీధి వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ శుక్రవారం తనిఖీ చేశారు.

ఈసందర్భంగా సచివాలయాలలోని ఇన్స్పెక్ష న్ రిజిష్టర్, నోటీసుబోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిస్టర్లతో పాటు సంక్షేమ పథకాల రికార్డులు పరిశీలించారు.

పెండింగ్‌లో ఉన్న సేవలను గడువులోగా పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయ కార్యదర్శులకు కమిషనర్ సూచించారు. ఎస్‌డిజి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, సూచించిన యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని తెలిపారు. జగనన్న లేఅవుట్లు నిర్మాణ పనులను క్రమం తప్పకఉండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్ధ వివిధ విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## బుజబుజ నెల్లూరులోని పారిశుద్ధ్యం, రోడ్లను పరిశీలించిన మేయర్



**నెల్లూరు కార్పొరేషన్, జూన్9, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్ధ పరిధిలోని అన్ని డివిజన్లలో పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ శుక్రవారం స్ధానిక 25వ డివిజన్‌లోని బుజబుజనెల్లూరు గిరిజన కాలనీలో కార్పొరేటర్ బుద్ధిపూడి నరసింహతో కలిసి పర్యటించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా డివిజన్లో బుజబుజనెల్లూరు గిరిజన కాలనీ సమీప ప్రాంతాల్లోని రోడ్లను మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు ఈ ప్రాంతంలోని గిరిజన కాలనీలో పారిశుధ్య నిర్వహణ పనులను పర్యవేక్షించామని తెలిపారు.

వ్యర్ధాలను బహిరంగ ప్రదేశాలలో వేయకుండా ప్రజలకు చైతన్యం కల్పించాలని అధికారులకు సూచించారు. చెత్త వ్యర్ధాలు ఎక్కడపడితే అక్కడ కనిపించకుండా ప్రణాళికాబద్ధంగా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, డివిజన్ పరిధిలో ఎప్పటికప్పుడు తాగునీరు, వీధిదీపాలు, కుక్కలు, పందులు సంచారణ వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మేయర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజలతో మేయర్ ప్రత్యక్షంగా మాట్లాడుతూ స్ధానిక సమస్యలు ఎమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. స్ధానిక నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్వేయర్‌కి ఘన సన్మానం



**సంగం జూన్ 9 ప్రబాతవార్త:** సంగం తహసిల్దారు కార్యాలయంలో విడవలూరుకి బదలీ అయిన సర్వేయర్ శోభన్‌బాబును తహసిల్దారు లక్ష్మీ ప్రసన్న ఆద్వర్యంలో సన్మానించారు.ఈ సందర్బంగా విఆర్ఒలు ,కార్యాలయం సిబ్బంది ఆయనకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## రాజకీయాలకు మేకపాటి కుటుంబం ఆదర్శం




**మర్రిపాడు, జూన్9 ప్రభాతవార్త:** రాజకీయాల్లో అవినీతికి తావులేకుండా మేకపాటి కుటుంబం ఆదర్శవంతంగా నిలిచారని అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచిస్తూ అందరికి తోడు, నీడగా ఉంటున్నారని అలాంటి వారికి తామంతా అండగా ఉంటామని మర్రిపాడు వైసిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మర్రిపాడు మండల కేంద్రంలోని వైసిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ముగ్గురే ముఖ్యమంత్రులున్నారని ఒకరు నందమూరి తారకరామారావ్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మరొకరు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని వీరిని రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు. 80సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన ఆనం రామనారాయణరెడ్డి తరచూ పార్టీలు మారుతూ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఏ రాజకీయ కుటుంబం చేయని విధంగా మేకపాటి రాజమోహన్‌రెడ్డి కుటుంబం ఉదయగిరిలో 250కోట్ల రూపాయల విలువ చేసే కళాశాలను ప్రభుత్వానికి అందజేయడం, మర్రిపాడు మండలంలో జవహర్‌నవోదయ పాఠశాలను ఏర్పాటు చేసి వారి సొంత నిధులు, సొంత స్థలాలను అందజేసి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం వైసిపి కంచుకోట అని 40సంవత్సరాల రాజకీయ చరిత్రలో కాంగ్రెస్, వైసిపికి చెందిన అభ్యర్థులే ఇక్కడి నుండి విజయం సాధించారన్నారు. రానున్న ఎన్నికల్లో పులివెందుల తర్వాత అత్యధిక మెజార్టీతో ఆత్మకూరు నియోజకవర్గం నుండి మేకపాటి విక్రమ్‌రెడ్డి గెలుపొందడం తథ్యమన్నారు. 2013 హైలెవల్ కెనాల్ ప్రారంభమైతే అప్పటి నుండి ఏపార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఉంటున్న ఆనం రామనారాయణరెడ్డి అప్పటి నుండి ఇప్పటి వరకు ఎందుకు పూర్తిచేయలేకపోయారని ప్రశ్నించారు . మీలాంటి పెద్దలు ఇలాంటి విమర్శలు చేస్తే మీ స్థాయి దిగజార్చుకోవడమేనని భావించాల్సి ఉంటుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ ఎడిఎఫ్ ద్వారా అభివృద్ధి పనులు చేస్తున్న ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి భవిషత్ లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. సచివాలయ , వాలంటీర్ వ్యవస్థను చూసి ప్రతిపక్షపార్టీలు అక్కసు వెళ్ళగక్కుకుతున్నారని 1వ తేదీ ఉదయాన్నే పించను, సంక్షేమ పథకాలు గ్రామంలోనే అందించేందుకు ఇలాంటి పనులు చేసే వ్యవస్థలు ప్రజలకు ఎంతో ఉపయోగమన్నారు. వాటిని విమర్శించడం తగదన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, పిఎసిఎస్ చైర్మెన్ మాధవరెడ్డి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కోనంకి శ్రీనివాసులునాయుడు, ఏపిలగుంట ఎంపిటిసి సభ్యులు హజరత్‌రెడ్డి, బూదవాడ మాజీ సర్పంచ్ లక్ష్మీరెడ్డి , మండల వైసిపి నాయకులు ఎం.శ్రీధర్‌రెడ్డి, యు.శ్రీనివాసులురెడ్డి, ప్రతాప్, జయరామయ్య, రవీంద్రబాబు, చంద్రా నారాయణస్వామి, పల్లవోలు సుధాకర్, షేక్ మౌలాలి , నాగేశ్వరరావ్ , వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీల్లో రు.33,155లు రికవరీలు



**కలిగిరి, జూన్09, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలోని 23పంచాయితీలలో జరిగిన సాజిక తనిఖీల్లో రు.33,155లు రికవరీలు చెల్లించాలిని సామాజిక తనిఖీలకు వచ్చిన అదికారులు సూచించారు. వివరాల్లోకి వెళ్తే కలిగిరి మండలంలో జరిగిన జాతీయ ఉపాదిహామీ పథకం కింద మండలంలోని 23 పంచాయితీలలో గతవారం రోజులనుండి సామాజిక తనిఖీల అదికారులు గ్రామాలో తిరిగి తనిఖీలు నిర్వమించారు. వారు జరిపిన తనిఖీలను శుక్రవారం కలిగిరి యంపిడిఓ కార్యాలయం ఆవరణంలో జిల్లా అధికారుల సమక్షంలో చదివి వినిపించారు. ఈసందర్బంగా కొన్నిగ్రామాలలో తనిఖీల సమయంలో లెక్కలు తప్పులు జరిగినందున ఆయాఫీల్డ్‌అసిస్టెంట్లకు రు.33,155లు రికవరీ చేయించాలని మండల అధికారులను ఆదేవించారు.కలిగిరి మండలాద్యక్షురాలు మెట్టుకూరు శిరీషారెడ్డి పాల్గొన్న ఈసామాజిక తనిఖీలలో జిల్లా అధికారులైనప్రొసిడింగ్ అధికారి నిర్మలానంద దేవి, క్లష్టర్ ఏపిడి గాయత్రీదేవి,సోషల్ ఆడిట్ యస్సార్పీ జె.యస్ రాజు,క్వాలిటీ కంట్రోల్ ఇఇ ఏణుగోపాల్,యంపిడిఓ కళాదరరావు, ఏపిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్‌రెడ్డికి ఘన సన్మానం



**చేజర్ల,జూన్9ప్రభాతవార్త:** చేజర్ల మండలం తూర్పుపల్లి ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ బదిలీ అయిన భాస్కర్‌రెడ్డిని ఆపాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. భాస్కర్‌రెడ్డి గతంలో సమగ్ర శిక్షలో కమ్యునల్ మొబలైజర్‌గా పనిచేస్తూ తూర్పుపల్లికి బదిలీపై వచ్చారు. భాస్కర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. నాడు-నేడులో ఆపాఠశాల పనులు ప్రారంభం చేయడంలో ఆలస్యం వహించడం వలన భాస్కర్‌రెడ్డి ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పనుల్లో వేగం పెంచాడు. సిబ్బందిని సమన్వయంతో కలుపుకొని వెళ్ళడం పాఠశాలలో అనేక కార్యక్రమాలను సక్రమంగా అమలు చేసి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల మనసును చూరగొన్నారు. భాస్కర్‌రెడ్డి ఆత్మకూరు మండలం పేరారెడ్డిపల్లి ఉన్నతపాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా బదిలీ అయ్యారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు ఆయన్ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు అల్లి సరోజ్‌కుమార్ , ఉపాధ్యాయులు , సిఆర్‌పి మాసనూరి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు ఈ.కె.వై.సి తప్పనిసరి



**నెల్లూరు కార్పొరేషన్, జూన్9, ప్రభాతవార్త:** నెల్లూరు నగరం సబ్‌ట్రెజరి పరిధిలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు తప్పనిసరిగ ఈ.కె.వై.సి ఈనెల 15వతేదిలోగ తమ కార్యాలయంలో నమోదుచేసుకోవాలని సహాయ ఖజానాదికారి షేక్ అహమద్ తెలియజేశాడు.శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలోమాట్లాడుతు ఈనెల 10తేది శనివారం మరియు 11వతేది ఆదివారం నెల్లూరు డివిజన్ సబ్‌ట్రేజరీ కార్యాలయంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు ఈ.కె.వై.సి నమోదుచేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.రెండవ శనివారం,ఆదివాలు ప్రభుత్వ శెలవుదినాలు అయినప్పటికి తమ కార్యాలయం పనిచేయడం జరుగుతుందని ఆయన స్పష్టంచేశారు.ఈ.కె.వై.సి నమోదుచేసుకునేందుకు ఆదార్‌కార్డు,ఫోన్ తప్పనిసరిగ తీసుకొని రావాలని సూచించారు.ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు కూడా పెన్షన్‌దారులకు ఈవిషయమై అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

## భూసమస్యల పరిష్కారానికి కృషి



**వరికుంటపాడు, జూన్9, ప్రభాతవార్త:** గ్రామాలలో నెలకొన్న భూసమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని తహసిల్‌దార్ అబ్దుల్‌హమీద్ అన్నారు.శుక్రవారంమండలపరిధిలోని తొడుగుపల్లిలో నిర్వహించిన రెవెన్యూసదస్సులో రూతులనుండి తహసిల్‌దార్ అర్జీలు స్వీకరించారు.ఈఅర్జీలలో ప్రధానంగ గ్రామంలోని ఆలయానికి దాతలు అందించిన సర్వేనంబర్ 200లోని 5.04ఎకరాలభూమి నిబందనలకు విరుద్ధంగ పట్టాలను సృష్టించి రిజిస్టర్‌చేయించుకున్నారంటు గ్రామంలోని కొంతమంది వ్యక్తులు వినతిపత్రాన్ని అందజేశారు.అలాగే అగ్రిమెంట్లద్వార భూములు కొనుగోలుచేసిన రైతులు షుమారు 70మంది వున్నారని తమకుపట్టాదార్ పాస్‌పుస్తకాలు మంజూరుచేయాలంటు వినతిపత్రం అందజేశారు.ఈసందర్బంగ తహసిల్‌దార్ మాట్లాడుతు జిల్లాకలెక్టర్ ఆదేశానుసారం సమస్యల పరిష్కారంకోసం ఈసదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు.పలుసమస్యలపై అర్జీలను సమగ్రంగ విచారించి అర్హులైన వారికి న్యాయంచేస్తామని చెప్పారు.ఈకార్యక్రమంలో వి.ఆర్.ఒ కొండయ్య,సర్వేయర్ కాలేకొండయ్య,స్తానికులు మానం మస్తానయ్య,తెల్లగొర్ల వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కాలువలలో పూడికలు,వ్యర్ధాలు తొలగించాలంటు వినతి



**కలువాయి జూన్ 2 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కలువాయిలో పాత పోస్టాఫీసు వద్ద ఉన్న సైడు కాలువలో పూడికలు పడమటి వీధిలోని కల్వర్టుబ్రిడ్జిలోని వ్యర్ధాలను తొలగించాలంటు స్దానిక సమస్యలపై శు క్రవారం జనసేన పార్టీ మండలాద్యక్షులు పెరంకొండ మనోహర్ ఆద్వర్యంలో నాయకులు పంచాయితీ కార్యాలయంలోని పంచాయితీ సెక్రటరీ సుదాకర్‌కు వినతి పత్రం అందజేశారు.కాలువలలో పేరుకొని పోయిన చెత్తా చెదారాల వల్ల దురవాసన వెదజలుతుందని ఆప్రాంత వాసులు ఇబ్బందులకు గురౌతున్నారని అధికారుల దృష్టికి తీసుకొని వెల్లిరు.ఈకార్యక్రమంలో నాయకులు పువ్వాడి నరేష్, ప్రవల్లిక,పసుపులేటి శ్రీహరి,యువకులు పాల్గొన్నారు.

## యంపీపీ ఎన్నికతో రాపూరులో సమసిన విభేధాలు



**రాపూరు, జూన్09ప్రభాతవార్త:** రాపూరు మండల ప్రజాపరిషత్ ఆధ్యక్షురాలి ఎన్నికతో రాపూరు మండలంలో వైసిపిలోని రెండు వర్గాలను ఏకం చేయడంలో తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు,వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త,రాష్ట కుమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి సపలీకృతులైనారు.రాపూరు యంపీపీగా పనిచేస్తూ మరణించిన చెన్ను బాలకృష్ణా రెడ్డి స్థానంలో నూతన యంపీపీ ఎన్నికకు ఎన్నికల సంఘం నోటిపికేషన్ జారీ చేయడంతో మండలంలోని పాపకన్ను వర్గం యంపీపీ పదవి తమకే ఇవ్వాలంటూ బిష్మించుకుంది. అలాగే తమ కుటుంబానికి చెందిన పెద్ద మరణంతో ఏర్పడిన పదవిని తమకే కేటాయించాలని చెన్ను వర్గాం కూడా పట్టుపట్టింది. దీంతో ఎన్నిక అనివార్యం కావడంతో రెండు వర్గాలు యంపీటీసిలతో ప్రత్యేకంగా క్యాంపు లు ఏర్పాటు చేశాయి. విషయం తెలుసుకున్న పార్టీ ఆధిష్టానం రాష్ట రాజకీయ వ్యవహారల ఇన్‌చార్జ్ సజ్జల రామకృష్ణా రెడ్డి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని తాడేపల్లికి పిలిచి చెన్ను బాలకృష్ణా రెడ్డి మరణంతో ఏర్పడిన పదవిని వారి కుటుంబ సభ్యులు సూచించిన వారికే ఇవ్వాలని సృష్ఠం చేశారు. దీంతో బుదవారం రాత్రి నెల్లూరులో జిల్లా మంత్రి కాకాణీ గోవర్ధన్ రెడ్డి, రాంకుమార్ రెడ్డి నివాసంలో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ నిర్ణయం మేరకు చెన్ను వర్గానికి చెందిన కుమ్మరిగుంట ప్రసన్నకు పార్టీ ద్వారా భీం అందిస్తున్నట్లు అందరూ అమె ఎన్నికకు సహకరించాలని కోరారు. అయితే తమ వర్గంలో 7 మంది యంపీటీసిలు వున్నారని తమకే యంపీపీ పదవి ఇవ్వాలంటూ పాపకన్ను వర్గం బీష్కించుకుంది.దీంతో గురువారం రాంకుమార్ రెడ్డి ,యంఎల్‌సీ మేరిగ మురళీదర్‌లు రాపూరు చేరుకోని సంక్రాంతిపల్లి లోని పాపకన్ను గార్డెన్‌సకు చేరుకోని పాపకన్ను మధుసూధన్ రెడ్డితో పాటు యంపీటీసిలతో సమావేశమై పార్టీ నిర్ణయానికి కట్టుబడాలని సూచించారు. అయితే అందుకు అంగీకరించిన పాపకన్ను వర్గం గురువారం నిర్వహించిన ఎన్నికల సమావేశానికి హాజరు కాలేదు. దీంతో శుక్రవారంకు ఎన్నిక వాయిదా పడటంతో నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తిరిగి పాపకన్ను వర్దీయులతో సమావేశమై పార్టీ ఆధిషానం నిర్ణయం ప్రతి ఒక్కరు గౌరవించాలని యంఎల్‌సీ మేరిగ మురళీధకర్‌తో కలసి తెలిపారు. దీంతో వారినిర్ణయానికి పాపకన్ను వర్గం అమొద ముద్ర వేయడంతో అందరూ కలసి శుక్రవారం ఎన్నికలకు హాజరై పార్టీ ఆదిష్టానం నిర్ణయం మేరకు ఎన్నికలలో పాల్గొని పార్టీ నిర్ణయించిన కుమ్మరిగుంట ప్రసన్నకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా యంపీపీకి నేదురుమల్లి రాంకుమర్ రెడ్డి,మేరిగ మురళీధర్‌లుఅభినందనలు తెలిపారు. ఇకపై మండలంలో రెండు గ్రూపులుగా వున్న వారు కలసి పనిచేసి పార్టీని ఇంకా బలోపేతం చేసి తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని రాంకుమార్ రెడ్డి,కోరారు. యంపీపీ ఎన్నికతో మండలంలో ఇరువర్గాల మద్య వున్న అంతరాయం తొలిగి మండలంలో వైసిపికి తిరుగులేని బలం చేకురిందని వచ్చేఎన్నికలలో గత ఎన్నికలకంటే అధిక మెజారిటీని మండలం నుండి సాధించాలని యంఎల్‌సీ మేరిగ మురళీధర్ కోరారు.
ఈ కార్యక్రమంలో పెంచలకోన దేవస్థానం ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, వైసిపిసినియర్ నాయకులు పాపకన్ను మధు రెడ్డి,బత్తిన పట్టాబి రామి రెడ్డి, యంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న,జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న,మాజీసొసైటీ ఆధ్యక్షుడు చెన్ను బాస్కర రెడ్డి, వైసిపి నాయకులు .జెసిఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి,నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి,మూరం రెడ్డి మధుసూధన్ రెడ్డి,కూకాటి పెంచలయ్య,మండల కోఆప్షన్ సయ్యద్,పలువురు సర్పంచ్‌లు,వైసిపి నాయుకులు కార్యకర్తలు వున్నారు.

## ప్లాస్టిక్ నిరోధానికి చర్యలు తీసుకోవాలి



**మర్రిపాడు, జూన్9ప్రభాతవార్త:** ప్లాస్టిక్ నిషేదానికి తగు చర్యలు తీసుకోవాలని ఆంధ్రపదేశ్ మానవహక్కుల పరిరక్షణ కమిటీ (కంజ్యూమర్ స్ రైట్స్ ప్రొటెక్షన్‌ఫోరమ్) ప్రతినిధులు కోరారు. ఈమేరకు మండలకేంద్రమైన మర్రిపాడులో ఆ మండల కమిటీ ప్రతినిధులు తహశిల్దార్ ఆనందరావ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు దండు జాన్సన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తల రత్నయ్య , మండల సెక్రటరీ సయ్యద్ కరిముల్లా లు మాట్లాడుతూ మండలంలో ప్లాస్టిక్ ఎక్కువై పర్యావరణానికి ఇబ్బందికరంగా మారిందన్నారు.

ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిల్స్ ఎక్కడంటే అక్కడ పడవేస్తున్నారని, వీటిని నివారించేందుకు కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆదేశాలతో గత ఏడాది జులై 1నుంచి పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణకు ప్రభుత్వాలు చర్యలు ప్రారంభించినా అన్ని ప్రాంతాల్లో కన్పించడం లేదన్నారు. ముందుగా మండల కేంద్రంతోపాటు అన్ని ప్రాంతాల్లో ఉన్న చిల్లర దుకాణాలు , వ్యాపారస్తులను పిలిచి సదస్సు నిర్వహించి ప్లాస్టిక్‌పై అవగాహన కల్పించి కాటన్‌తో తయారయ్యే గుడ్డ సంచులు వాడాలని, పచ్చదనం పరిశుభ్రత పరిరణక్ష పాటించాలని , సీజనల్ వారీగా వచ్చే వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన సూచనలు, జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు.

## వైఎస్ఆర్ పశుభీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**పొదలకూరు జూన్ 9 ప్రభాతవార్త:** డాక్టర్ వైఎస్ఆర్ పశుభీమా పథకాన్ని పశువుల యజమా నులందరు సద్వినియోగం చేసుకో వాలని ఆల్తుర్తి పశువైద్యశాల డాక్టర్ పచ్చా రాధిక విజ్ఞప్తి చేశారు .శుక్రవారం వైద్యశాలలో నిర్వహిం చిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ పచ్చ రాధిక మాట్లాడుతు ఈ భీమా పథకం కింద పశువులు గుర్రెలు మేకలు,పెంచే రైతులు కార్డు దారులు ఎస్‌సి,ఎస్‌టికు 25 శాతం చెల్లిస్తే మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తుందని వారు తెలిపారు. ఇందువల్ల వారికి నష్టపరిహారం వస్తుందని అన్నారు. ఈ పథకం వల్ల ఎటువంటి మరణాలు జరిగినా ప్రభుత్వం వీరికి నష్టపరిహారం చెల్లిస్తుందని అన్నారు.ఆల్తుర్తి వైద్యశాల పరిధిలో 7 పంచాయితీలు ఉండగాఈగ్రామాలలో రైతులందరు



గ్రామంలో ఉన్న ఎహెచ్‌ఎని సంప్ర దించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ నస్రీనా, ఉ ప స ర ్ప ం చ్ ఖాదర్‌భాషా,వైద్యులు లక్కు సురేష్‌రెడ్డి, పరుచూరు పెంచలయ్య, తెల్లమేకల మస్తానయ్య,కలికి వెంకటర మ ణా రె డ్డి , చె ల్ల వ ల్లి పెదరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిఎల్‌ఎం వర్క్‌షాపులో గండికోట ప్రతిభ

**బుచ్చి జూన్ 9 ప్రభాతవార్త:** పౌండేషనల్ లిటరసి అండ్ న్యూమరసి,నిపుణ్‌భారత్ మిషన్ సంయుక్త ఆద్వర్యంలో నెల్లూరు దర్గామిట్టలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్దాయి టి,ఎల్,ఎమ్ వర్క్‌షాపులో బుచ్చిరెడ్డిపాలెం రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్‌కుమార్ ప్రతిభను చాటారు. ప్రాథమిక స్దాయిలో పిల్లలకు తెలుగు పదాలు సులభంగా నేర్పడం, సంఖ్యలను పరిచయం చేసి వేగంగా గుర్తు పట్టడంపై బోదనాభ్యసన కృత్యాలు తయారు చేసి సమగ్రశిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజక్టు కో ఆర్డినేటర్ కె



ఉషారాణి అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ జి సుధీర్‌బాబు,బాలభవన్ డైరక్టర్ గోవిందరాజులు సుభద్రాదేవి ఐటిడిఎ ఏఎంఒవై శాంతకుమారి చేతుల మీదుగా ప్రశాంసాపత్రం అందుకున్నారు. సెప్టెంబర్‌లో మనదేశం జి20కి ఆతిద్యమిస్తున్న సందర్బంగా జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా విద్యకు సంబందించిన సృజనాత్మకనైపుణ్యాలు వెలికి తీస్తున్నారని అన్నారు.ప్రతిభ చాటిన గండికోటను ఎంఇఒ ఎం.దిలీప్‌కుమార్ ఉపాధ్యాయులు అభినందించారు.

## విశ్వనాధరావుపేటలో జంగిల్ క్లియరెన్స్



**బిట్రగుంట, జూన్ 9 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాధరావుపేట గ్రామ పంచాయతీలోని కొత్తూరు గ్రామంలో తరచు విద్యుత్ అసౌకర్యానికి కారణమైన చెట్లను శుక్రవారం గ్రామ సర్పంచ్ గందూరు మంజుల ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగించారు. చెట్లు దట్టంగా పెరిగిపోయి విద్యుత్ స్తంభాలపై వాలిపోవడంతో ఈ ప్రాంత ప్రజలు విద్యుత్ సమస్యని ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు ఎస్.కె.మహబూబ్‌బాషా, ఆర్.చైతన్య, విద్యుత్ లైన్‌మెన్ ఏలియా, వైసిపి నేత గందూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన తహశీల్దార్



**బిట్రగుంట, జూన్ 9 ప్రభాతవార్త:** బోగోలు మండలంలోని ముంగమూరు, సాంబశివపురం గ్రామ సచివాలయాలను మండల తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించడంతో పాటు సచివాలయంలో వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో వున్న దరఖాస్తుల వివరాలు, స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలు వంటివి పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది, విఆర్వో అలహరి పార్ధసారధి వున్నారు.

## జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు



**కావలి రూరల్, జూన్ 9 ప్రభాతవార్త:** జవహర్ భారతి డిగ్రీ కళాశాలలోని ఎస్ఆర్ శంకరన్ హాలు నందు శుక్రవారం స్పోర్ట్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వన్‌టౌన్ ఎస్ఐ పఠాన్ జమాల్‌వలి పాల్గొని మాట్లాడారు. తాను జవహర్ భారతి కళాశాల వంటి గొప్ప కళాశాలలో చదవలేకపోయానని అంతటి అదృష్టం తనకు కలగలేదని ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులు ఎంతో అదృష్టవంతులని విద్యార్థులు ఈ కళాశాలలో వున్న క్రీడా సౌకర్యాలను ఉపయోగించుకుంటూ చదువుపై కూడా శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గొప్ప దార్శనికుడు, విద్యావేత్త, విద్యా ప్రదాత స్వర్గీయ దొడ్ల రామచంద్రారెడ్డి జవహర్ భారతి కళాశాల ప్రారంభం నుండి ఒక వైపు ఆటలకు మరో వైపు చదువుకు సమాన ప్రాధాన్యత ఇచ్చారన్నారు. దానిని వారి తనయుడు ప్రస్తుత రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జమాల్‌వలిని రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి లక్ష్మి వినయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యంనాయుడు తదితరులు దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్, ఎస్ఎఫ్‌సి డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి స్పోర్ట్స్ యాక్టివిటీల్స్ 2023-24 సంవత్సరానికి సంబంధించిన డిపార్ట్‌మెంట్ రిపోర్ట్‌ను సభ ముందుంచారు. ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి అతిథుల చేత సుమారు 150 మంది విద్యార్థిని, విద్యార్థులకు నగదు బహుమతి తదితరాలు అందజేశారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు అధ్యాపకులు అతిథులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్డులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ని కలిసిన ఎపి ఎన్జీవో అసోసియేషన్ బాధ్యులు



**కావలి రూరల్, జూన్ 9 ప్రభాతవార్త:** కావలి మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కిరణ్‌ను శుక్రవారం ఎపి ఎన్జీవో అసోసియేషన్ కావలి అధ్యక్షులు ఎన్.శివకుమార్, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కావలి మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సచివాలయాలలోని ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందించి ఉద్యోగుల పట్ల తాను అనుకూలమని ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ప్రమీల, లక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కిరణ్‌ని సత్కరించిన జనసేన నేతలు



**కావలి, జూన్ 9 ప్రభాతవార్త:** కావలి మున్సిపల్ కమిషనర్‌గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన కిరణ్‌ను జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ దుశ్శాలువాతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. శుక్రవారం జనసేన పార్టీ నేతలతో అళహరి కమిషనర్ కార్యాలయంలో కమిషనర్‌ని కలిశారు. ఈ సందర్భంగా అళహరి మాట్లాడారు. కావలి పట్టణాన్ని పచ్చదనం, పరిశుభ్రతతో తీర్చిదిద్దాలన్నారు. రోడ్లు వేసి వీధి దీపాలు వెలిగించి, మురికినీరు పారుదల చేపట్టి కావలి ప్రజల ప్రశంసలు పొందాలని కోరారు. మంచి కమిషనర్‌గా పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సమ్మన వెంకట సుబ్బయ్య, మస్తాన్, ఆలా శ్రీనాధ్, రవికుమార్, మురళి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, తిరుమలశెట్టి సుధీర్‌కుమార్, చిరుత జడ, చాన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలు సకాలంలో పూర్తికావాలి



**కోవూరు, జూన్ 9 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని జగనన్న కాలనీల్లో చేపడుతున్న గృహ నిర్మాణాల లక్ష్యాలు సకాలంలో పూర్తయ్యేలా సంబంధిత లేఅవుట్ అధికారులు గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజూవారీ లక్ష్యాలను నిర్ణయించుకుని వాటిని సకాలంలో పూర్తిచేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లబ్ధిదారుల్లో మరింత వేగవంతం పెంచి నిర్మాణాలు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ ఏఈ మాధవయ్య, తదితరులు ఉన్నారు.

## వైసీపీ పాలనలో ఒకవైపు కరెంటు కోతలు-మరో వైపు బిల్లుల షాక్‌లు



**కోవూరు, జూన్ 9 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యుత్ రంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించడమే కాకుండా ఒకవైపు కరెంటు కోతలు, మరోవైపు బిల్లుల షాక్‌లతో సామాన్య ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారన్నారని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధిక రేటుకు విద్యుత్ కొనుగోలు చేశామని, ఆ భారాన్ని ట్రూఅప్ చార్జీల పేరుతో వినియోగదారునిపై వేయడమే కాకుండా 2014-19 తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో వాడుకున్న విద్యుత్ కూడా ఇప్పుడు ఇంధన సర్ధుబాటు చార్జీల పేరుతో వసూళ్లు చేస్తున్నారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో వినియోగదారుల నుంచి కస్టమర్ చార్జీలు 30 రూపాయలు మాత్రమే వసూలు చేస్తే నేడు వైసీపీ పాలనలో కిలోవాట్‌కు 75 రూపాయలు వంతున వసూలు చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పాలనలో కరెంటు చార్జీలు పెంచకపోయినా సక్రమంగా విద్యుత్ అందిస్తే ఇప్పుడు ఈ పాలనలో 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై 18093 కోట్ల భారాన్ని వేశారన్నారు. ఇది చంద్రబాబు సమర్థతకు ప్రస్తుత ముఖ్యమంత్రి అసమర్థతకు నిలువెత్తు నిదర్శనం రాష్ట్రంలోని విద్యుత్ రంగమేనన్నారు. ఇపనపటికైనా ప్రభుత్వం వివిధ రూపాల్లో వేస్తున్న విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించడమే కాకుండా విద్యుత్ కోతలు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రవికుమార్, రమణయ్య, ఉయ్యూరు వేణు, గోపాల్, మురళీకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, వినయ్, వహీద్, వేమయ్య, తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**కోవూరు, జూన్ 9 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 28వ తేది వరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ఆయా గ్రామాల్లోని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజ అన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. రైతులు ఈ సదస్సులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , ఆర్ఐ రమణయ్య, తదితరులు ఉన్నారు.

## స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, జూన్ 9 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో స్పందనలో వచ్చే అర్జీలపై సంబంధిత శాఖ ఉద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామ సచివాలయం-3ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటిస్తూ బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## రైతు భరోసా కేంద్రం తనిఖీ



**సైదాపురం జూన్ 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని మండల వ్యవసాయశాఖా అధికారిణి హైమావతి శుక్రవారం తనిఖి చేశారు. ఈ సందర్భంగా హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతు ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులోఉన్నాయని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఆమె వెంట రాజశేఖర్ తదితరులున్నారు.

## మట్టి ట్రాక్టర్లపై ఎస్సై దాడులు- 3 ట్రాక్టర్లు సీజ్



**కోవూరు, జూన్ 9 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు పెన్నాపరివాహక ప్రాంతాల నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న 3 ట్రాక్టర్లను కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు దాడులు చేసి సీజ్ చేశారు. సీజ్ చేసిన ట్రాక్టర్లను కోవూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఈ మేరకు కేసు నమోదు చేశారు.

## 4 గంటల పాటు నేడు విద్యుత్ కోత



**కోవూరు, జూన్ 9 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి 1 గంటల వరకు కోవూరులోని 33 కేవీ లైన్ ఇంటర్‌లింక్ లైన్ వర్క్ కార్యక్రమాలు చేపడుతున్న దృష్ట్యా వివిధ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో డీఈ సతీష్ తెలిపారు. ప్రజలు పై సమయాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, దీనిని గమనించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు ట్రాన్స్‌కో పరిధిలోని కోవూరుమండలం ప్రాంతంలో 4 గంటలపాటు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## 5కోట్లమంది ఆంధ్రులకు చంద్రబాబే దిక్సూచి



**కలిగిరి, జూన్09, ప్రభాతవార్త;** 5కోట్లమంది ఆంద్ర ప్రజలు ఎదురు చూస్తున్న ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని ఉదయగిరి టిడిపి ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు తెలిపారు. శుక్రవారం కలిగిరి బొల్లినేని క్యాంప్‌కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహానాడులు బాబు ప్రవేశ పెట్టిన మీభవిష్యత్‌కు బరోసా కరపత్రాన్ని బొల్లినేని ఆవిష్కరించి నాయకులకు కార్యకర్తలకూ పంచి పెట్టారు. అనంతరం ప్రజల భవిష్యత్‌కు బరోసా కల్పించిన చంద్రబాబు చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు కలిసిరాగా బొల్లినేని క్షీరాబిషేకం గావించారు. అనంతరం జరిగిన సమావేశంలో రామారావు మాట్లాడుతూ బాబు ప్రకటించిన ఈ జనరంజకమైన పథకాలను జనంలోకి తీసుకెళ్లాల్సిన భాద్యత భాద్యతగల కార్యకర్తలపై ఉందన్నారు. ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చచంద్రబాబు 150రోజుల కార్యచరణను త్వరలో ప్రకటించ నున్నారన్నారు. భవిష్యత్కుఉ గారంటీ మ్యాని ఫోస్టో అమలు సాద్యమేనని, దీనిపై అనుమానాలు ఉంటే వైసిపి నాయకులుతమతో చర్చకు రావాలని బొల్లినేని సవాల్ విసిరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో తిరిగేసమయంతో ప్రజలతో మమేకమవ్వాలన్నారు. అస్సలు దేశంలో సంక్షేమం పుట్టిందే తెలుగుదేశం కుటుంభంనుడేనని గుర్తించుకోవాలన్నారు, టిడిపి అధికారంలోకి రాగానే అమ్మకువందనం, లనే పథకంద్వారా ఇంటిలో ఎంతమందిచదువుకుంటే అందరికీరు15వేలు చోప్పున తల్లులకాథాల్లో జమచేస్తా మన్నారు. 18నుండి 59సంవత్సరాలలోపలవయస్సు కలిగిన వారందరికీనెలకు రు1500లు చొప్పునవాకి కాథాల్లో వేస్తామన్నారు. ఇంటింటికి సురక్షితమైననీరుకుళాయిలద్వారా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంభంవిజయరామిరెడ్డి, చంచల్ బాబుయాదవ్, బిజ్జం వెంకట క్రిష్ణారెడ్డి, చీమల తాతయ్య, కాకు మహేష్, కాకి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులను సైతం మోసం చేస్తున్న జగన్



**నెల్లూరు జూన్ 8, ప్రభాతవార్త-వైద్యం:** వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు పూర్తి అయిందని పాదయాత్రలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకోపోగా గిరిజనులను సైతం జగన్ మోసం చేశాడని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొట్లూరి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో పొట్లూరి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంతో రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా ఇల్లు లేకుండా ఉండకూడదనే ఆలోచనతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల పేదలకు కోసం రూ.18,645కోట్లను ఈ రాష్ట్రానికి విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ ఇళ్ళ నిర్మాణంలో గిరిజనులను అనే ఆలోచన కూడా లేకుండా ఈ జిల్లాలో అనేక చోట్ల నాశిరకం ఇళ్ళను నిర్మించడమే కాకుండా ఒక్కొక్క చోట ద్వారాలు, కిటికీలు లేకుండా ఈ ప్రభుత్వం చేసిందని ఆయన మండిపడ్డారు. గిరిజనులకు అందాల్సిన సంక్షేమ పథకాలను పక్కదారి మళ్ళించి గిరిజనుల అభివృద్ధి నిరోధకుడుగా జగన్ తయారైయ్యాడని విమర్శించాడు. కరోనా సమయంలో రాష్ట్రంలో రూ.2.68కోట్లమందికి ప్రధానమంత్రి గరీబ్‌కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా 28.5 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఉచితంగా అందించిందని, కరోనా సమయంలో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి సహాయ సహకారాలు అందించపోవడమే కాకుండా కరోనా వ్యాక్సిన్ నేషన్ కూడా తామే వేసినట్లు జగన్ ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, యుక్తవయస్సులోని బాలికలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు పోషకాహారాన్ని అందిస్తున్న ఘనత మోదీదేనన్నారు. ఇంకా ఇలాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి, కోట్లాది రూపాయలను రాష్ట్ర ప్రభుత్వానికి నిధులను అందిస్తున్నా, ఆ నిధులను జగన్ ప్రభుత్వం పక్కదారి మళ్ళించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధులను ఇవ్వడం లేదని మోదీపై బురదచల్లే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు. ప్రత్యేకించి గిరిజనుల అభ్యున్నతి కోసం రాష్ట్రంలో యూనివర్శిటీ, 13 ఏకలవ్య మోడల్ పాఠశాలలను ఏర్పాటుచేసిన ఘనుడు మోదీ అని కొనియాడారు. గిరిజన మహిళ నేడు రాష్ట్రపతిగా ఉన్నారంటే అది కేవలం మోదీతోనే సాధ్యమైందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు, చాచ్చుల.ప్రసాద్, ఉపాధ్యక్షుడు ఏలూరు.బుజ్జయ్య, మనికల.సంజీవమ్మలు పాల్గొన్నారు.

## కాటేపల్లి సచివాలయంలో రెవెన్యూ సదస్సు



**వింజమూరు, జూన్9ప్రభాతవార్త:** వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీలోని మాధవనగర్, తమిదపాడు, కాటేపల్లి గ్రామాలకు సంబంధించి రెవెన్యూ సదస్సును కాటేపల్లి సచివాలయంలో శుక్రవారం నిర్వహించారు. తహసిల్దార్ చొప్పారవీంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు సర్పంచ్ ఎం.విజయలక్ష్మమ్మ హాజరయ్యారు. ఈసదస్సులో పంచాయతీ పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలపె పరిష్కారానికి కిందిస్థాయి సిబ్బందికి తహసిల్దార్ ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ సదస్సులో వచ్చే వినతిపత్రాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేస్తారన్నారు. అర్జీలను జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో నమోదు అవుతాయన్నారు. వ్యవసాయ భూముల రీసర్వే ప్రక్రియ గురించి రైతులతో సమగ్రంగా చర్చించారు. పెండింగ్ సమస్యలు 2వ విడత సర్వేలో పరిష్కారం చేపడతామన్నారు. సర్వేలో ఎలాంటి అవకతవకలు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన మేరకు అనుగుణంగా సమగ్ర సర్వే చేపట్టామన్నారు. ఈసర్వే ద్వారా భూముల నైసర్గిక స్వరూపాన్ని రెవెన్యూ రికార్డుల్లో తప్పనిసరిగా పొందుపరుస్తారన్నారు. జిల్లా రెవెన్యూ అధికారుల సూచనల మేరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తూ సకాలంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సర్పంచ్ విజయలక్ష్మి, గ్రామస్తులు కలసిపంచాయతీ పరిధిలోని మేత, వాగు పోరంబోకు భూములను ఫారెస్ట్‌కు బదిలీ చేయవద్దని వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు పాడిపరిశ్రమను నమ్ముకొని జీవిస్తున్నారని ప్రస్తుతం ఆ భూములను ఫారెస్ట్‌కు అప్పగిస్తే పశువులకు మేత దొరక్క ఇబ్బందులు పడాల్సి వస్తుందని, కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టి గ్రామీణ ఉపాదిహామీ పనులు కూడా నిలిచిపోతాయన్నారు. కావున ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి మేత, వాగు పోరంబోకు పొలాలను పారెస్ట్‌కు బదిలీ చేయవద్దని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ శిరాజ్, సర్వేయర్ ఖాదర్‌హుసేన్, విఆర్ఒ రమణయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వింజమూరు పంచాయతీ కార్యదర్శిగా శ్రీనివాసరావ్



**వింజమూరు, జూన్9ప్రభాతవార్త:** వింజమూరు మేజర్ పంచాయతీ కార్యదర్శిగా బంగారు శ్రీనివాసరావ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వింజమూరు కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఉగ్గు శ్రీనివాసులు బదిలీపై సంగం మండలం సిద్ధిపురం పంచాయతీ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వరికుంటపాడు కార్యదర్శిగా ఉన్న బంగారు శ్రీనివాసరావ్ వింజమూరు కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన ఎంపిడిఒ, సర్పంచ్‌ను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వింజమూరు పారిశుధ్యం మెరుగుకు తనవంతు కృషి చేస్తానన్నారు. రక్షిత మంచినీటి సరఫరా కు అంతరాయం లేకుండా చూస్తానన్నారు.

## ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇని కలిసిన వైసిపి నాయకులు



**వింజమూరు, జూన్9ప్రభాతవార్త:** వింజమూరు వైసిపి నాయకులు అంకినపల్లి శివశంకర్‌రెడ్డి , మండల వైసిపి ప్రచార కార్యదర్శి అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డిలు శుక్రవారం ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ మేడా శ్రీనివాసులురెడ్డిని కలిసి శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. ఈసందర్భంగా అంకినపల్లి మాట్లాడుతూ నెల్లూరుజిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశామని, వింజమూరు మండలంలో జరుగుతున్న జలజీవన్‌మిషన్ పనుల గురించి వివరించామన్నారు. పలు గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరామన్నారు.

## ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం



**వింజమూరు, జూన్9 ప్రభాతవార్త:** మండలంలోని రావిపాడులో కొండపల్లి కుటుంబీకుల ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీగంగాభవాని తల్లి ఆలయ పనులు శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా కొండపల్లి రమేష్ , కెసికెనాయుడు మాట్లాడుతూ తమ వంశస్తుల ఆరాధ్య దైవమైన గంగభవాని అమ్మవారి ఆలయం నిర్మాణానికి అమ్మవారు తనకు అన్ని విధాలా సహకరిస్తున్నారని, అమ్మవారి ఆశీస్సులతో త్వరితగతిన ఆలయ నిర్మాణపనులను పూర్తిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొండపల్లి లక్ష్మమ్మ, కొండపల్లి వంశస్తులు కొండపల్లి మాలకొండయ్య, వెంకటేశ్వర్లు, సురేష్, కొండపల్లి ఆడపడుచులు.


## అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయాలి



**సైదాపురం జూన్ 9 ప్రభాతవార్త** మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయాలని డివిజనల్ డవలప్‌మెంట్ అధికారి డి .వసుమతి తెలిపారు. స్ధానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో పలుశాఖాల అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు సచివాలయం నిర్వహణ సక్రమంగా ఉండి బయోమెట్రిక్ హాజర్ 95 శాతం పైన ఉండాలని తెలిపారు. ప్రతి సర్వీసులు మరింత వేగవంతం చేయాలని అన్నారు.

అదార్ సర్వీసులు ప్రతి సచివాలయంలో రెండు రోజుల చొప్పున నిర్వహించి ప్రతి ఒక్కరికి ఆదార్ సర్వీసులు అందించాలని సూచించారు.ముఖ్యమంగా గ్రామ సచివాలయ నిర్మాణాలు,నాడు-నేడు పనులు , హౌసింగ్ పనులు మరింత వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం సైదాపురం సచివాలయం పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించి పిల్లల ఎత్తు, బరువు కొలతలు పరీక్షించారు. అదే విధంగా రామసాగరం సచివాలయం పరిధిలోని హౌసింగ్ లేవుట్‌లను గ్రామ సచివాలయాన్ని తనీఖి చేశారు.ఈకార్యక్రమంలో సిడిపిఒ సునంద, హౌసింగ్ ఏఇ భాస్కరావు, మండల వైద్యులు పలుశాఖల అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## కుంభాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే




**బిట్రగుంట, జూన్ 9 ప్రభాతవార్త**బోగోలు మండలం సుందరగిరివారికండ్రిక పంచాయతీలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో శిల విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శుక్రవారం కుంభాభిషేక మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకొని వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు.ఆయన వెంట పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

## ఆర్టీసి ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ





**కావలి, జూన్ 9 ప్రభాతవార్త** కావలి ఆర్టీసి డిపో గ్యారేజి ఆవరణలో శుక్రవారం ఆదర్శ ఉద్యోగుల అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసులు ఆదర్శ ఉద్యోగులను అభినందిస్తూ మాట్లాడారు. నిర్వహణ ఖర్చులు తగ్గించడం ద్వారా ఆదాయం పెంచుకోవచ్చునన్నారు. ఆర్టీసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం ద్వారా ముఖ్యమంత్రి మన బాధ్యతలను మరింత పెంచారన్నారు. రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి ప్రజల మన్ననలు పొంది సంస్థ ప్రతిష్టని కాపాడాలని కోరారు. అత్యధిక ఇంధన పొదుపు సాధించిన డ్రైవర్లు బాలకోటయ్య, కోదండయ్య, అత్యధిక బస్సు రాబడి తెచ్చిన కండక్టర్లు పి.వి.ఎస్.ప్రసాద్, సి.హెచ్.వెంకటేశ్వర్లకు నగదు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మెకానికల్ ఫోర్‌మెన్ ఎస్.కె.ఖాజామొహిద్దీన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డాకారపు రవిప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు ఎస్ఆర్‌వో పరిధిలో తొలి రిజిస్ట్రేషన్



**కోవూరు, జూన్ 9 ప్రభాతవార్త :** కోవూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో శుక్రవారం రాజుపాలెం గ్రామ సచివాలయానికి సంబంధించి తొలి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను సంబంధిత లబ్దిదారునికి రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ డీఐజీ కిరణ్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ దారులు ఆయా సచివాలయాల పరిధిలోనే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు సబ్ రిజిస్ట్రార్ పి. శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి జాలయ్య, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండాలి



**కోవూరు, జూన్ 9 ప్రభాతవార్త :** జిల్లాలోని సహకార సొసైటీలు రికార్డు నిర్వహణను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా సహకార శాఖ అధికారి బి. సుధా భారతి అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సొసైటీ కార్యాలయాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొసైటీ పరిధిలో రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడమే కాకుండా రుణదారుల శాతాన్ని ఘననీయంగా పెంచాలన్నారు. ఇప్పటికే సొసైటీ పరిధిలో నిర్మాణాలు పూర్తయిన సొసైటీ గోదాములను సొసైటీకి హాండోవర్ చేయాలని ఇప్పటికే డీఈకి కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ గోదాములను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోని మరింత లాభాల్లోకి రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి ఉద్యోగులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని సత్కరించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెలూ ్లరు,జూన్9 ప్రభాతవార్త-విద్య** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు కాంట్రాక్ట్‌లెచ్చరర్స్ క్రమబద్ధీకరణ, సిపిఎస్ రద్దు లాంటి సహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపేందుకు నేడు ఆయనను కలవటం జరిగిందన్నారు.ఆర్టీసీ ఉద్యోగులు,ఎయిడెడ్ అధ్యాపకులను, వైద్య విదాన పరిషత్ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయటం, 10వేలమందికి పైగా లాంగ్వేజీ పండింట్స్‌ను స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోట్ చేయటం, నాడునేడు ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేయటం వంటి సంస్కరణలతో వైకాపా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. 10వేలమంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించటం, సిపిఎస్ రద్దు వంటి జనరంజక నిర్ణాయాలతో ప్రభుత్వ ఉద్యోగులకు బద్రత లబిందిందన్నారు. భవిష్యత్‌లో ఉద్యోగులు, ఉపాద్యాయుల పట్ల తమ ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలియజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధీ కూలి మృతి

**సైదాపుం జూన్ 9 ప్రభాతవార్త** జాతీయ గ్రామీణ ఉపాధీ ద్వారా చేస్తున కాలువ పనులను చేసేందుకు వెళుతున్న కూలీ మార్గ మద్యంలో హటాత్తుగా గుండెపోటో రావడంతో మృతి చెందాడు. స్ధానికుల వివరాలు మేరకు మండలంలోని మరలపూడి గ్రామ సచివాలయం పరిధిలో జాతీయ గ్రామీణ పథకం దా ్వరా కాలువ పనులు చేసేందుకు వెళుతున్న మన్నెం రమణారెడ్డి (55) కూలీకి మర్గమద్యలో హఠత్తుగా గుండెపోటు వచ్చి కుప్ప కూలీ పోయాడు.దీంతో స్దానికులు వెంటనే దగ్గరలో ఉన్న ప్రవేటు వైద్యశాలకు తీసుకొని వెళ్లగా రమణారెడ్డి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## ఫీజుల పేరుతో దోచుకుంటున్న కార్పోరేట్ పాఠశాలలపై చర్యలు చేపట్టాలి



**నెల్లూ్లరు,జూన్9 ప్రభాతవార్త-విద్య** విద్యను వ్యాపారంగా మార్చి అధిక ఫీజులు వసూళ్లచేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుతింటున్న జిల్లాలోని కార్పోరేట్ పాఠశాలలు, విద్యాసంస్ధలపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆదిత్యసాయి డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు వినతిపత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారిణి గంగా భవానిని కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆదిత్యసాయ మాట్లాడుతు జిల్లాతో పాటూ నగరంలో కార్పోరేట్ పాఠశాలలు విచ్చల విడిగా ఫీజుల పేరుతో నగదు వస్లూళు చేస్తున్నారన్నారు. ఎల్‌కేజీ విద్యకు ఒకొ క్కరికి రూ.25వేలు పైన ఫీజులు తీసుకోవటంతోపాటూ బుక్స్, యాక్స్, యూనిపారం పేర్లతో మరో 15000 అదనంగా వసూళ్లచేస్తున్నా విద్యాశాఖ అధికారులు ఇంతవరకు స్పందించట పోవటం దారుణమన్నారు. 2022 లో అధిక ఫీజులు వసూళ్లచేస్తున్న కార్పోరేట్ దందాను అరికట్టేందుకు ప్రభుత్వం జీఓ నెంబర్ 53,54లను తీసుకువచ్చిందని, ఈ జీఓ వచ్చిన నెలరోజులకే కార్పోరేట్స్ కోర్టులోఅపీలుకు వెల్లటం జరిగిందన్నారు. కోర్టు ఆ జీవోలను సస్పెండ్ చేసిందన్నారు. వెంటనే ప్రభుత్వం ఆ జీఓలపై అపిల్‌కు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే అదికారులు తక్షణం ఓ కమిటీని ఏర్పాటుచేసి తనిఖీలు నిర్వహించి ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మనోజ్, పార్ధసారధి, కాలం, సందీప్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ ప్లాట్ల యజమానులు స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**నెల్లూరు కార్పొరేషన్,జూన్9,ప్రభాతవార్త** పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలంతా బాధ్యతగా సహకరించాలని,ఖాళీ ప్లాట్ల యజమానులు వారి స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ వికాస్‌మర్మత్ కోరారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 18వ డివిజన్ హరినాధపురం ప్రాంతంలో జరుగుతున్న చెత్తసేకరణ పనులను నగరపాలక సంస్ధ కమిషనర్ శుక్రవారం ఉదయం 6:30గంటలకు పర్యవేక్షించారు.ఖాళీ ప్లాట్లను పరిశుభ్రంగా ఉంచుకునేలా యజమానులను గుర్తించి వారికి నోటీసులు అందించాలని శానిటేషన్ అధికారులను ఆదేశించారు.దూరప్రాంతాల్లో ఉన్న స్థల యజమానులతో మాట్లాడి శుభ్రం చేయడానికి అవసరమైన ఖర్చులు భరించకుంటే,కార్పొరేషన్ ఆధ్వర్యంలోనే పారిశుద్ధ్య నిర్వహణ చేపడతామని తెలియజేయాలని సూచించారు.అలాగే డ్రైను కాలువల్లో క్రమం తప్పకుండా పూడికతీత పనులను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు.వీధుల్లోని లిఫ్ట్ పాయింట్లు వద్ద నుంచి చెత్తను సేకరించవద్దని,కచ్చితంగా డోర్‌టు డోర్ చెత్త సేకరణ మాత్రమే జరగాలని శానిటేషన్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్ధ ఆరోగ్య శాఖాధికారి,శానిటేషన్ సూపర్వైజర్లు,శానిటేషన్ ఇన్స్పెక్టర్లు,సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అదనపు కార్మికులతో లేఅవుట్ల నిర్మాణ పనులను వేగవంతం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్,జూన్9,ప్రభాతవార్త** జగనన్న కాలనీ లేఅవుట్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన మేరకు అదనపు కార్మికులను నియమించుకుని,నిర్మాణ పనుల్లో వారిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని హౌసింగ్ విభాగం అధికారులను నగరపాలక సంస్ధ కమిషనర్ వికాస్‌మర్మత్ ఆదేశించారు.స్థానిక హరినాధపురం, ముత్తుకూరు రోడ్డు కూడలిలోని భవన నిర్మాణ కార్మికులను కమిషనర్ శుక్రవారం కలిసి మాట్లాడారు.జగనన్న కాలనీ నిర్మాణాలను దినసరి వేతన కార్మికులుగా పనులు చేసేందుకు వారు సుముఖత వ్యక్తం చేశారని కమిషనర్ తెలిపారు.అవసరమైన లేఅవుట్లలో అదనపు కార్మికులతో నిర్మాణ పనులు చేపట్టాలని హౌసింగ్ కార్పొరేషన్ డి.ఈ ని కమిషనర్ ఆదేశించారు.

## కల్లూరుపల్లి గ్రావెల్ తవ్వకాలను తక్షణం నిలిపివేయాలి




**నెల్లూరు,జూన్9 ప్రభాతవార్త-విద్య** కల్లూరుపల్లి కొత్త చెరువువద్ద గ్రావెల్‌తవ్వకాలను ఇచ్చిన అనుమతులను తక్షనం రద్దుచేయ్యాలని జనసేన నగరఅధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు డిమాండ్ చేశారు. గ్రావెల్ త్వకాలను నిరసిస్తూ స్థానికులు కల్లూరుపల్లి చెరువువద్ద చేపట్టిన ఆందోళణకు ఆయన వారి పార్టీ తరపున మద్దతు ప్రకటించారు.ఈ సందర్బంగా సుజయ్ మాట్లాడుతు వైకాపా నాయకులు, మద్దతు దారులకు ఇష్టానుసారంగా అనుమతులు ఇవ్వటం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో ఇదే ప్రాంతంలో గ్రావెల్ గుంటల్లో పడి అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, ప్రస్తుతం ఇదే పరిస్థితి పునరావృత్తం కాకుండా చూడాల్సిన బాధ్యత అదికారులపై ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని నివాసాల మద్య ఇచ్చిన గ్రావెల్‌తవ్వకాల అనుమతులను త క్షణం రద్దుచేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయుకలు తదితరులు పాల్గొన్నారు.

## భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు నెల్లూరు పర్యటన

**నెల్లూరు కార్పొరేషన్,జూన్9,ప్రభాతవార్త** భారతపూర్వ ఉపరరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు 5రోజుల పర్యటన నిమిత్తం జూన్ 10న నెల్లూరు రానున్నారు.జూన్ 14వరకూ నెల్లూరు జిల్లాలో వివిధ కార్యక్రమాలలో ఆయన పాల్గొంటారు.జూన్ 10న రైలుమార్గంలో రాత్రి 7గంటలకు నెల్లూరు చేరుకుంటారు.సర్ధార్ పటేల్‌నగర్‌లోని కుమారుడి నివాసంలో బసచేస్తారు. జూన్ 11న నర్రవాడ వెంగమాంబ తిరుణాళ్ళకు బయలుదేరి వెళ్లి అమ్మవారిని దర్శించుకుంటారు.అనంతరం ఉదయగిరి ప్రజలు నిర్వహిస్తున్న ఆత్మీయ సమావేశంలో పాల్గొని నెల్లూరు తిరిగి చేరుకుంటారు.రాత్రికి సర్ధార్ పటేల్ నగర్‌లోని నివాసంలో బస చేస్తారు.జూన్ 12న కస్తూరి దేవి స్కూల్ ప్రాంగణంలోని డా.రవీంధ్రనాధ్ ఠాగూర్ భవనంలో గురువుకి వందనం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొంటారు.వారి గురువు మోపూరు వేణుగోపాలయ్య స్మృతి సంచికను ఆవిష్కరిస్తారు.రాత్రికి వెంకటాచలం స్వర్ణభారత్ ట్రస్ట్‌లో బస చేస్తారు.జూన్ 13న స్వర్ణభారత్ ట్రస్ట్‌లో నిర్వహించనున్న ఎన్టిఆర్ శతజయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొంటారు. జూన్ 14న రాత్రఇ 8గంటలకు రైలు మార్గంలో హైదరాబాద్ బయలుదేరి వెళతారు.

## రాపూరు యంపీపీగా కుమ్మరగుంట ప్రసన్న



**రాపూరు,జూన్09ప్రభాతవార్త** రాపూరు మండల ప్రజాపరిషత్ ఆధ్యక్షురాలిగా కుమ్మరిగుంట ప్రసన్న ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తిరుపతయ్య ప్రకటించారు. శుక్రవారం రాపూరు మండల పరిషత్ కార్యలయంలో యంపీపీ ఎన్నికకు సంబందించి నిర్వహించిన సాదారణ సమావేశంలొ కుమ్మరిగుంట ప్రసన్నను సిద్దవరం యంపీటీసి ఆధ్యక్షురలిగా ప్రసన్న పేరును ప్రతిపాధించగా రాపూరు బిట్ 1 యంపీటీసి ప్రసన్నను బలపరిచారు. ఇందుక సభ్యులందరూ ఎకకంఠంతో ఆమొదం తెలపడంతో కుమ్మరిగుంట ప్రసన్న ఏకగ్రీంగా ఆధ్యక్షురాలిగా ఎంపికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ మేరకు ఆమెకు మండల ప్రజాపరిషత్ ఆధ్యక్షురాలిగా ఎంపికైనట్లు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆధ్యక్షురాలిగా ఆమె చేత ప్రమాణా స్వీకరాం చేయించారు. మండల ప్రజా పరిషత్ ఆధ్యక్షురాలిగా ఎన్నకైన కుమ్మరిగుంట ప్రసన్నను జిల్లా స్థానిక సంస్థల యంఎల్‌సీ మేరిగ మురళీధర్ అభినందించారు. ఈ ఎన్నికలలో మండలంలోని అందరు యంపీటీసిలు యంపీడీఓ వీర్రాజు తదితరులున్నారు.రే

## రెవెన్యూ సదస్సులో అర్జీలు స్వీకరించిన ఆర్‌డిఒ



**బుచ్చి జూన్ 9 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కాళాయకాగొల్లు గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఆర్‌డిఒ ఎ. మలోలా రెవిన్యూ సదస్సును పరిశీలించారు. రైతుల వద్ద అర్జీలు స్వీకరించారు. అనంతరం సచివాలయం పరిశీలించారు.జొన్నవాడ రీసర్వేను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఈకార్యక్రమం ఎంతో మంచి కార్యక్రమం అని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈకార్య క్రమంలో తహసిల్దారు సుధీర్‌కుమార్, డిప్యూటి తహసిల్దారు విజయ్,ఆర్ఐ సుధా, సర్వేయర్ , విఆర్ఒ మహేష్, విలేజి సర్వేయర్ అనూషా, సెక్రటరీ,సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు.

## సోచ్ స్టోర్ట్‌లో రెడ్‌డాట్ సేల్స్

**నెల్లూరు,జూన్9 ప్రభాతవార్త-విద్య** వినియోగదారులక దేశంలోనే అత్యుతమ షాపింగ్ అనుభవాలను పంచుకున్న తమ సంస్థ స్టోర్ట్స్, ఆన్‌లైన్‌లలో రెడ్‌డాట్ సేల్స్‌ను ప్రారంభించటం జరిగిందని సోచ్ షాపింగ్ మార్కెటింగ్ అధికారి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని పిఎన్ఆర్ పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగ సంస్థ ప్రతినిధిలు మాట్లాడుతు ఈనెల 8నుండి ఈ రెడ్‌డాట్ సేల్ అందుబాటులోకి వచ్చిందన్నారు.

ఈ సేల్స్‌లో చీరలు, సల్వార్, సూట్లు, కుర్తీలు,టునిక్స్, డ్రెస్, మెటిరీయల్స్ పై 50శాతం రాయితీలను అందించనున్నామన్నారు. ఈ వేసవికి సోచ్ వస్త్రాలపై ప్రత్యేక రాయితీలను అందిస్తుందన్నారు. కాటన్, సిల్క్ , సీల్ బ్లెండ్, జార్జెట్స్, వేసవి స్ఫూర్తిదాయకమైన రంగులతో ఈ వేసవిని మరింత ప్రత్యేకంగా చేసుకోవాలని వారు కోరారు. తమ సంస్థలో అద్భుతమైన ఎథ్నిక్‌వేర్‌ను తక్కువ ధరలకు పొందవచ్చన్నారు. అందరూ తమను ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని వినతి

**సీతారామపురం జూన్ 9 ప్రభాతవార్త** తమను ఒ వ్యక్తి మోసం చేశాడని తమకు న్యాయం చేయాలని సీతారామపురం మండలంలోని ఆదర్శ పాఠశాలలో గతంలో ప్రిన్సిఫల్‌గా పనిచేసిన నారాయణమ్మ ఆమె భర్త శ్రీనివాసులు కోరారు.

విలేకరులతో వారు మాట్లాడుతూ షేక్ మౌలాలి అనే వ్యక్తి సందిరెడ్డి వెంకటరెడ్డి అనే వ్యక్తికి చెందిన భూమిన కొనుగోలు చేద్దామని వారి వద్ద నుండి ఏకరాకు లక్షా 40 వేలు చొప్పును 23 లక్షాల 48 వేల రూపాయాలను షేక్ మౌలాలి తీసుకున్నట్లు వారు తెలిపారు. పూర్తి నగదు చెల్లించన తరువాత రిజిష్టేషన్ పక్రియకు మౌలాలి ముందుకు రాకవడంతో అనుమానం వచ్చి విచారించగా ఆ భూమి సందిరెడ్డి వెంకటరెడ్డికి చెందినది కాదని ప్రభుత్వం ఎస్‌సి,ఎస్‌టిలకు కేటాయించిన భూమిగా రికార్డులలో ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాము మోసపోయామని తెలుసుకొన్నామని అన్నారు.అంతే కాకుండా తమకు చెందిన మినరల్ వాటర్‌ప్లాంట్,జెసిబి, ట్రాక్టర్లు సైతం అతని ఆదీనంలో వుంచుకొని నకిలీ పత్రాలు సృష్టించి తనదిగా చెలామణి చేసుకుంటున్నాడని బాధితులు వాపోయారు. అతనిని పూర్తి స్దాయిలో విచారించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.